

8వ పేజీలో...

# కమనీయం రమణీయం .. రామయ్య కళ్యాణం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 20, నవంబర్ 2023 8 పేజీలు

# గిరిజనేతరులకూ.. పట్టాలు

నేటి పట్టా



పెద్దాయనను గెలిపించండి రాజకీయ చాణక్యుడు వనమా

2 లో..

అంబసత్రం భూముల సమస్య పరిష్కరిస్తాం

1/70 సమస్య పరిష్కారానికి ఏదో ఒక దారి వెతుకుతాం

సింగరేణిని మోడీ మింగేయాలని చూస్తున్నారు

రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు సింగరేణి కోసం ఏనాడూ మాట్లాడదు

సింగరేణి కార్మికులకు రూ.711 కోట్ల బోనస్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించండి

కొత్తగూడెం రోడ్‌షో లో మంత్రి కేటీఆర్

కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త: రాజకీయ చాణక్యుడు వనమా వెంకటేశ్వరరావు ఈ వయస్సులో కూడా నియోజకవర్గం అభివృద్ధితో పాటు నియోజకవర్గ ప్రజల సంక్షేమంపైన ఆయన తపన అని అటువంటి పెద్దాయనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కోరారు. కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ కేటీఆర్ ఆదివారం కొత్తగూడెం రోడ్‌షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్‌బజార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కొత్తగూడానికి కీలకపాత్ర అని, అందుకే తనకు కొత్తగూడెంపై ఎంతగానో ప్రేమ ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో ఉద్యమంలా ఉవ్వెత్తున ఎగిసిపడుతూ ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గురునతపై ఓటేసి వనమాను అసెంబ్లీకి పంపిం చాలని కోరారు. కొత్తగూడెం నియోజ కవర్గం వ్యాప్తంగా



2వ పేజీలో...

# పాటలతో మారు మోగుతున్న.. ఊరువాడ

-ఎన్నికల ప్రచారంలో ఆకర్షణగా నిలిచిన పాటలు

-ప్రచారంలో కళాకారులకు కలిగిన ఉపాధి

ప్రభాతవార్త, ఖమ్మం: ఎన్నికల ప్రచార గడువు సమీపిస్తుండటంతో వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచార జోరు ఊపదుకుంది. ప్రచార రథాలు, పాటలతో ఊరువాడా మారు మ్రోగుతున్నాయి. ఎక్కడ చూసిన ప్రచార రథాలకు మైక్‌లను ఏర్పాటు చేసి గ్రామ, పట్టణ వీధుల్లో ప్రచారం నిర్వహిస్తుం డటంతో కళాకారులు పాడిన పాటలు ఆకర్షణగా నిలిచాయి. ఎన్నికల ప్రచార వేళ కళాకారులకు ఉపాధి కలిగింది. పాలకులు ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను పాటల రూపంలో ఆలపిస్తుండటంతో ప్రతి ఒక్కరూ చెవుల నిక్కబొడిచి వింటున్నారు.ప్రధాన కూడళ్లల్లో ప్రచార రథాలను కొంతసేపు నిలిచి జనాలకు పాటలను వినిపిస్తున్నారు.



5 లో..

# యాదాద్రి తరహాలో .. భద్రాద్రి

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భద్రాచలం ప్రజలు ఆలోచించి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కోరారు. ఆదివారం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

రాములోరి సాక్షిగా భద్రాచలం అభివృద్ధి బాధ్యత నాదే

రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

భద్రాద్రి ప్రజల మనోభావాలకు అనుగుణంగా కార్యాచరణ

వరద నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటాం

ప్రాజెక్టులను ఆపే స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పండి

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తారక రాముడికి భద్రాద్రి వాసుల నీరాజనం ..!





8వ పేజీలో...

# హైదరాబాద్ జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసికి పదోన్నతి

-పదోన్నతి పొందిన మండా వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం

-సన్మాన సభలో పాల్గొన్న పలువురు న్యాయమూర్తులు

# భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

ఎన్నికల అబ్జర్వర్ తుషార్ కాంత మహంతి

ఓట్ల లెక్కింపు కేంద్ర ఏర్పాట్లు తనిఖీ

# గిరిజనేతరులకూ పోడు పట్టాలిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

కొన్ని సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. గిరిజనేతరులకు సైతం ఎన్నికల అవగానే పోడు పట్టాలు ఇస్తామని, అంబసత్రం భూముల సమస్యలను పరిష్కరిసానతమని అన్నారు. అదే విధంగా 1/70 యాక్టు సమస్య పరిష్కారానికి కూడా ఏదో ఒక పరిష్కారాన్ని వెతుకుతామన్నారు. సింగరేణి సంస్థను ప్రధాని నరేంద్రమోడీ మింగేయాలని చూస్తున్నారని, సంస్థను ప్రైవేట్‌పరం చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేనిని కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నప్పటికీ పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్‌లకు ఓటేస్తే సింగరేణి నిర్వీర్యం చేస్తారని విషయాన్ని సింగరేణి కార్మికులతో పాటు కార్మిక కుటుంబాలు గుర్తించాలని అన్నారు. సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి కేసీఆర్ అని కేసీఆర్‌తోనే సంస్థ మనుగడ ఉందని అన్నారు. సింగరేణి కార్మికులకు రూ.711 కోట్లు దసరా, దీపావళి బోనస్‌గా ఇవ్వడంతో పాటు లాభాల్లో 34 శాతం వాటా ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతీ విషయాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించి సంస్థ మనుగడ కోసం కొత్తగూడెంలో కారును గెలిపించాలని కోరారు.

మూడోసారి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండని ప్రతీ మహిళకు నెలకు రూ.3 వేలు అందిస్తామని, రూ.400 ఉన్న గ్యాస్ ధరను మోడీ రూ.1200 పెంచాడని, రూ.800లను కేసీఆర్ భరించి రూ.400కే గ్యాస్ అందిస్తామన్నారు. దేశంలో ఎకనకడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ క్రేన్ ద్వారా టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు కుఏటీఆర్‌కు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుతో పాటు ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జేవీఎస్ చౌదరి పాల్గొన్నారు.

# పాటలతో మారు మోగుతున్న ఊరువాడా

(మొదటి పేజీ తరువాయి..)

ప్రస్తుత పాలకులు గత పాలకులు సైతం ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో వారు చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను సైతం పాటల రూపంలో ప్రచార హోరు కొనసాగిస్తున్నారు. 2014, 2018లో జరిగిన ఎన్నికల ప్రచారాన్ని, ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రచారాన్ని పోల్చుకుంటే కొత్త తరహాలో పాటలను తయారు చేసి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఆయా పార్టీల ఎజెండాలను సైతం పాటల రూపంలో జనంలోకి తీసుకెళ్లుతున్నారు. తెలంగాణ కవులు, కళాకారులు సైతం పాటలను రాసి ఆలపిస్తుండటంతో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా వింటున్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగాలు ప్రతిబింబించేలా పాటలతో ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. ప్రస్తుతం వివిధ పార్టీల నుండి ఎంతో మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. పలుచోట్ల ద్విముఖ, త్రిముఖ, చతుర్ముఖ పోటీలు జరుగుతున్నాయి. ఏ ఒక్క అభ్యర్థి కూడా ప్రచారంలో తీసిపోలేదంటూ ప్రచారాన్ని ముమ్మరం చేసి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు పాటల రూపంలో వివరిస్తున్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఆయా గ్రామాల్లో ప్రచార సభలు నిర్వహించి చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియపర్చి తిరిగి ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆ తరువాత ప్రచార రథాలను ప్రచార ఆయుధాలుగా ఉపయోగించి పాటల రూపంలో ప్రజలను మరింత చైతన్యపరుస్తున్నారు. వివిధ పార్టీల అభ్యర్థులు నియోజకవర్గ కేంద్రాల్లో ప్రచార సభలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నేటికి ప్రచార సభలు కొనసాగుతున్నాయి. ఆయా సభల్లో కవులు, కళాకారులు ఆలపిస్తున్న పాటలు సభకు వచ్చిన వారిని ఉత్తేజపరుస్తున్నాయి. సభలకు అతిథులు వచ్చి ఉపన్యాసం ప్రారంభించేంత వరకు కవులు, కళాకారులతో పాటలు పాడిస్తూ ప్రజలను ఉర్రూతలు ఊగిస్తున్నారు. ఎన్నికల ప్రచార అస్త్రాల్లో ఈసారి వివిధ ఆయా పార్టీల అభ్యర్థులు పాటలకు పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చింది తామేనని, ఒక పార్టీ కళాకారులు ఆలపించగా ఎందరో తెలంగాణ వాదుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకునా న్నమని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మరోపార్టీ ప్రచారాలతో దూసుకపోతునా న్నయి. ఒకసారి రాజ్యాధికారాన్ని తమకు అప్పగిస్తే పరిపాలన అంటే ఎమిటో చేసి చూపిస్తామని మరోపార్టీ ప్రచారం కొనసాగిస్తుంది. ఆటపాట ఎన్నికల ప్రచారంలో ఆగ్రభాగంలో నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం ఏర ్పడిన తరువాత మూడోసారి జరిగే శాసనసభ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఆయా పార్టీల అభ్యర్థులు, అదిష్టానాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారాలు పాటల రూపంలో, సభలు, సమావేశాల ద్వారా ముమ్మరం చేశారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని, భరోసాను నింపేందుకు కళాకారుల పాటలు తోడ్పడుతున్నాయి అనడంలో సందేహం లేదు. ప్రజలను చైతన్యపర్చాలంటే ఎన్నికల ప్రచారంలో కళాకారుల పాటలకు మించింది మరోకటి లేదంటున్నారు. ఈ క్రమంలోనే ఆయా పార్ట్టల అభ్యర్థులు గళ బలంతో ఎన్నికల్లో దూసుకపోతున్నారు.

## ఈ నెల 21,22 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

జిల్లాలో ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 21,22 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. ఆదివారం నకిరేకల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నకిరేకల్ నియోజకవర్గనికి సంబంధించి ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించి రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ తో చర్చించారు. నవంబర్ 21,22 తేదీలలో శిక్షణా తరగతులు ఉదయం 9 గంటలకు,మధ్యాహ్నం 2 గంటలకు సెషన్‌వారీగా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓ.పి.ఓ.లకు ఈ నెల 25 న శిక్షణా తరగతులు ఉదయం,మధ్యాహ్నం సెషన్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకు కేటాయింపు చేసిన ఆయా తేదీలలో ఆర్డర్ ప్రకారం హాజరు కావాలని తెలిపారు.హాజరుకాని వారిపై క్రమ శిక్షణాచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా కేంద్రం నందు ఏర్పాటు చేయనున్న ఫెసిలి టేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, తహశీల్దార్ జి.ప్రసాద్, పాల్గొన్నారు.



# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అప్రమత్తతతో విధులు నిర్వహించాలి



కేంద్ర ఎన్నికల సంఘ స్పెషల్ జనరల్ అబ్జర్వర్ అజయ్ వినాయక్

భువనగిరి ప్రభాతవార్త :

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరిగేలా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ అజయ్ వి.నాయక్, కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా సూచించారు. కేంద్ర ఎన్నికల స్పెషల్ అబ్జర్వర్లు ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ సిఎన్.మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే,






డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, అడిషనల్ డిప్యూటీ పోలీసు కమీషనర్ రవికుమార్‌లతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విధులు నిర్వహించాలని, వెబ్కాస్టింగ్ పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్స్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రతి ఒక్కరూ, ఓటు వినియోగించుకునేలా, హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో ఓటింగ్ గోప్యతను కాపాడాలని, సి-విజిల్ యాప్ ద్వారా నిబంధనల ఉల్లంఘనలపై ప్రజలు ఫిర్యాదులు చేసేలా, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో స్వీప్ ప్రచార కార్యక్రమాలు విస్తృతం చేయాలని తెలియజేస్తూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. జిల్లా కలెక్టర్ హనమంతు కే.జెండగే జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై చేపట్టిన చర్యలను పవర్ పాయింట్ ప్రైజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో చేపట్టిన రూట్లు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటర్ల సంఖ్య, స్వీప్ ప్రచార కార్యక్రమాలు, ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, దివ్యాంగులు, 80 వయస్సు పైబడిన వారికి హోమ్ ఓటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లు, అత్యవసర విభాగాల సిబ్బందికి 12-డి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలు, ఇప్పటివరకు సీజ్ చేసిన మద్యం, నగదు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు, భువనగిరి అరోరా కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లపై, ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది వివరాలను, ఎన్నికల నిబంధనలను పాటించేలా ఫ్లయింగ్ స్క్వాడ్ వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు నిర్వహిస్తున్న పనులను వివరించారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ ఎన్నికల ఏర్పాట్లలో తీసుకున్న బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న చర్యలను, కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తు, ఈవిఎం యంత్రాల సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను వివరించారు.

# కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రారంభం



కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త

2023-24 సంవత్సరానికి గాను కల్లూరులోని కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు గానుగాడుటకు కర్మాగారం వైస్ ప్రెసిడెంట్ చల్లగుల్ల నాగేశ్వరరావుచే ఆదివారం క్రషింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో మేనేజ్‌మెంట్ రైతులకిచ్చే ప్రోత్సాహాలను, చెరుకు ధరను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం 2023-24 సీజన్‌కు గాను చెరుకు 1,30,000 టన్నుల గానుగ ఆడుటకు నిర్ణయించారని, మన పాత జోన్‌లైన అశ్వారావుపేట, వైరా-కుడి, మధిర, ఎర్రుపాలెం మండలాలు మన ఫ్యాక్టరీ క్రింద కలవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంవత్సరం చెరుకు ధర ఒక్కింటికి రూ. 3,200/-లుగా ప్రకటించినట్లు తెలిపారు. 2023-24 సీజన్ చెరుకు నాటు రైతులకు నాలుగున్నర శాతం అడుగుల దూరం నాటిన రైతులకు ఒక ఎకరానికి రెండు టన్నుల విత్తనం ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు. 2023-24 సీజన్ చెరుకు నాటు రైతులకు నాలుగున్న అడుగుల దూరం నాటిన రైతులకు ఒక ఎకరానికి రెండు టన్నుల విత్తనం ఖరీదు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతం నుండి చెరుకు రవాణా చేయు జోన్ రైతులకు 55 కి.మీ దూరం దాటిన తరువాత ప్రతి టన్నుకు కిమీకు ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణి



తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు రూ. 10 వేలు విలువచేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి అధ్యక్షతన జోన్ చైర్మన్ చలువాది నగేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నగేష్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, గుర్రాల రామ్ బ్రహ్మరెడ్డి, రెడ్డెం వీర నరసింహారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, నారాయణపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సి విజిల్ యాప్‌పై అవగాహన



తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త

త్వరలో జరిగే అసెంబ్లి ఎన్నికల్లో సి విజిల్ యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సెక్టార్ అధికారి యం. తాజుద్దీన్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని మల్లారం, బాలపేట గ్రామాల్లో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసిన అనంతరం సి విజన్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఎలక్షన్ కమీషన్ ఓటర్లకు చేరువ చేయటం కోసం అక్రమాలు జరగకుండా ఉండటం కోసం సి విజన్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, దానిని అవసరమైనప్పుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల మహాసభను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:

ఈ నెల 24వ తేదీన నేలకొండపల్లి నందు జరుగనున్న పాలేరు నియోజకవర్గం స్థాయి దివ్యాంగుల మహసభను జయప్రదం చేయాలని టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు టిడిజేఏసి ఆధ్వర్యంలో దివ్యాంగుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి పివి చలమయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఇందు కోసం చేపట్టాల్సిన కార్యాచరణను ఆయన వివరించి చెప్పారు. ఈ సందర్భంగా కొత్తకొత్తూరు గ్రామ దివ్యాంగుల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి అధ్యక్షుడుగా తాటికొండ రఘుప్రసాదు, కార్యదర్శిగా మాదాసు లక్ష్మీ, సభ్యులుగా రామవరపు నాగరాజు, సురేగాని తులశమ్మ, గంజి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ కార్యదర్శి పాగర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి...

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 106వ,జయంతి వేడుకలను కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వపించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు దేశంలో ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చి గరీబ్‌హాటావో నినాదంతో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు పాటుపడి బ్యాంకులనుజాతీయకరణం చేసి దేశం కొరకు ప్రాణత్యాగం చేసిన వీరవనితగా ఎస్టీ రిజర్వేషన్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టి పేదవారికి ఇందిరమ్మగా అవతరించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,మేకల మల్లిబాబుయాదవ్, షేక్ ఫత్తే మహమ్మద్, ఎంపీటీసీలు సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, పాతలింగాల సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఉప సర్పంచులు అజ్మీర లక్ష్మణ్, భూక్యా సునీత, శ్రీరాములు, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, గండు సాగర్, అజ్మీర శివ, ఆలోత్ శివ, మాలోత్ బావ్‌సింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, దొడ్డ వేణు, బోడ రాజేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి 76వ,జన్మదిన వేడుకలను పాత లింగాల గ్రామంలోని వారి స్వగృహంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, మహిళలు, యువ జన కాంగ్రెస్ శ్రేణులు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.పుట్టిన రోజుశుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పిసత్కరించి సేవలనుకొనియా డారు. వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్



ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు రెడబోతు గోపి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, మేకల మల్లి బాబు యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు,నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, సునీతలక్ష్మీనారాయణ, రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, జరపల లక్ష్మణ్‌నాయక్, మాలోతు సరిరామ్‌నాయక్, అప్పన పిచ్చయ్య,న భూక్యా లాలునాయక్, బోడ రాజేష్, గండు సాగర్, అజ్మీర శివనాయక్, ఆలోత్ శివ, మాలోత్ ప్రేమ్‌కుమార్, మాలోత్ బావుసింగ్, ముక్తి సాంబ శివరా వు, సర్పంచులు కిన్నెర నాగయ్య, మాలోత్ రామ్ చందర్, లకావత్ సునీ త,కొడెం సులోచన, ధరావత్‌రామ్‌జీనాయక్, బాలునాయక్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

తిరుమలాయపాలెం, నవంబర్ 19, ప్రభాతవార్త :





రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన నల్లగట్టు జశ్వంత్ (17) నల్లగట్టు చరణ్ (15) ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్ళి కాకరవాయి తిరిగి వెలుతుండగా మార్గమధ్యలో దమ్మాయిగూడెం సరస్వతి స్కూల్ సమీపంలో వరంగల్ వైపు నుండి ఖమ్మం వైపు వెలుతున్న లారీ అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే యువకులు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తిరుమలాయ పాలెం పోలీసులు సంఘన స్థలాన్ని చేరుకొని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వం తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై వరాల శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్నప్పటి నుండి ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న యువకులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తారన్న సమయంలో ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఇరు కుటుంబాలతో పాటు కాకరవాయి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కారేపల్లి,నవంబర్ 19, ప్రభాతవార్త :

మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి మనస్థాపంతో పురుగుమందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బోటితండాలో ఆదివారం చోటుచేసుకుంది. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన వివరాల ప్రకారం బోటి తండాకు చెందిన గుగులోత్ సైదులు (27) చిన్నప్పటి నుండి మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతుండేవాడు తనకు మతిస్థిమితం సరిగా లేదని అంటుండడంతో మనస్తాపం చెందిన సైదులు శనివారం పురుగుల మందు తాగి రోడ్డుపై పడి ఉండడంతో అది గమనించిన స్థానిక 108 వాహనంలో అతనిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సైదులు ఆదివారం ఉదయం మృతి చెందాడు. అతని మృతిపై మృదుడి మేనల్లుడు ధరంసోతు రవికుమార్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## హరిప్రియ ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం : ముద్రగడ



ఇల్లందు,అర్బన్,నవంబర19, ప్రబాతవార్త:

గతం ఎన్నికలో హరిప్రియ గెలుపే లక్ష్యంగ పనిచేసిన మేము ఈ సారి అదే హరిప్రియ ఓటమే లక్ష్యంగ పనిచేస్తామని టీడీపీ నియోజవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ అన్నారు.ఆదివారం వారి కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్త సమావేశంలో అయన పాల్గొని మట్లాడుతూ,ఇల్లందు నియోజవర్గానికి మేలు చేస్తుందని గత ఎన్నికల్లో తాము కాంగ్రెస్ అభ్యర్థిగా పోటిచేసిన హరిప్రియకు మద్దతు ఇచ్చి గెలిపిస్తే గెలిచినతరువాత సహకరించిన నాయకులను,వ్యక్తులను పట్టించుకునే దఖాలా లేదన్నారు.నియోజకవర్గ వ్యాపితంగ అమె ఓటమే లక్ష్యంగ పనిచేస్తుమన్నారు. ఇందు కోసం టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలోకి గుమ్నూర్ సర్పంచ

మంథని - ప్రభాతవార్త

మంథని మండలం గుమ్నూర్ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు బందెల లావణ్య ఆమె భర్త బందెల రామస్వామి శనివారం రాత్రి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి

# కేటీఆర్ రోడ్ షోకు జన సంద్రమైన కొత్తగూడెం





**కొత్తగూడెం, నవంబర్ 19 – ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్తగూడెం రోడ్‌షోలో భారీ సంఖ్యలో అభిమానులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రోడ్‌షోలో భాగంగా కేటీఆర్ కొత్తగూడెం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అపార అనుభవం కలిగిన నాయకుడు... ఎల్లప్పుడు కొత్తగూడెం అభివృద్ధిని కాంక్షించే వనమాను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, బీమా శ్రీధర్, జేవీఎస్ చౌదరి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. "జై వనమా... జైజై కేటీఆర్..." అంటూ నినాదాలతో కొత్తగూడెం ప్రజలు హోరెత్తించారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై సీనియర్ నాయకుడు ప్రచారం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై ఓటర్ల వద్దకు వెళ్ళి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని సున్నంబట్టి గ్రామంలో ఓటర్లతో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపులో ప్రజలకు ఇచ్చిన, మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని వచ్చే ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశాడు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడైన పిలకా వెంకటరమణారెడ్డి ప్రతి రోజు దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలు పర్యటించి వ్యవసాయ కూలీలు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని ముమ్మర పరిచారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయి



**అన్నివర్గాలకు కేసీఆర్ అండాదండ**

**పినపాక నియోజక వర్గంలో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థి రేగా కాంతారావు**



**కరకగూడెం,ప్రభాతవార్తః**
పినపాక నియోజక వర్గంలో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థి రేగా కాంతారావు కరకగూడెం మండలంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునాధపాలెం, బర్లగూడెం, నర్సంపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తొలిత స్థానిక ప్రజలు, మహిళలు పూలతో పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వ పాలనలో పినపాక నియోజక వర్గంలోని అన్ని గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందాయని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించేందుకు కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మోనిఫెస్టో ప్రకారం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్ రూ.5.16,దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచుతామన్నారు. మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు,అర్హులైన పేద మహిళలకు రూ.400లకు గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ఈ నెల 30 వ తేదీన జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతికి దళిత బంధు పథకాన్ని తెచ్చి పది లక్షలరూపాయలు అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పూర్తి కాగానే హుజూరాబాద్ తరహాలో పినపాక నియోజక వర్గంలోని ప్రతి దళిత కుటంబానికి దళిత బంధు అందజేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఖచ్చితంగా ఇచ్చి తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దుమ్ముగూడెం గ్రామవాసి మృతి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుమ్ముగూడెం గ్రామానికి చెందిన మల్లుల రామారావు (65) అనే వ్యక్తి అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడు రామారావు వ్యక్తి గత పనుల నిమిత్తం దుమ్ముగూడెం చిన్ననల్లబెల్లి వైపు వెళ్ళే గ్రామంలో దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద మూల మలుపు దాటుతుండగా లక్ష్మీనగరం నుండి పర్ణశాల వైపు ద్విచక్రవాహనంపై ముగ్గురు వ్యక్తులు వెళ్తూ (త్రిబుల్‌రైడింగ్) అతి వేగంగా వెళ్తూ మృతుడు రామారావు నడుపుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టారు. దీంతో అతను కిందపడడంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగి అక్కడిక్కడే మృతిచెందాడు.

త్రిబుల్ రైడింగ్ ద్వారా ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న వ్యక్తులు ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్రం కిష్టారం సమీపంలోని తీగనపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా మృతుడు రామారావు సంతలు తిరిగి ఫ్యాన్సీ సామాన్లు అమ్ముకుంటూ జీవించేవాడు. అతని మృతితో దుమ్ముగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై నేడు సమీక్ష

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 19 – ప్రభాతవార్త:**
ఐడీవోసీ కార్యాలయంలోనరి సమావేశ మందిరంలో సోమవారం నాడు ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమన్వయ సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికలతో హాజరుకావానలి కోరారు.

## కొత్తగూడెంలో సీపీఐ పార్టీకి భారీ షాక్

**- ఎంపీ వద్దిరాజు సమక్షంలో చేరిన సర్పంచ్, వార్డు సభ్యులు**



**కొత్తగూడెం, నవంబర్ 19 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం ని యోజకవర్గంలో సీపీఐ పార్టీకి భారీ షాక్ తగిలినట్లైంది. నియోజ కవర్గంలోని రుద్రం పూర్ పంచాయతీకి చెందిన సీపీఐ సర్పంచ్ గుమ్మ డి సాగర్‌తో పాటు 8 మంది వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎన్నికల ఇంచార్జి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సీపీఐకి చెందిన ఈసం ఈశ్వరి, గుమ్మడి దివ్య, కాంగ్రెస్ పార్టీకి చెందిన దనసరి శ్రీరాము లు, బానోత్ నాగేశ్వరరావు, కొర్సా పద్మ, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకటరావు అనుచరులు బోడ మణి, బన్ను పద్మ, మేకల రవి తది తరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కాపు కృష్ణ, రాజేందర్, సంకుబాపన అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములు పాదయాత్రగా చిన్నఅరుణాచల క్షేత్రంకు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భద్రాద్రి అయ్యప్ప భజన బృందం ఆధ్వర్యంలో అయ్యప్పమాలధారులు భద్రాచలం నుండి మహాపాదయాత్రగా దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్నఅరుణాచలక్షేత్రానికి ఆదివారం చేరుకున్నారు. భద్రాచలానికి చెందిన గురుస్వాములు రెల్లి తాతారావు, జెట్టి తులసీ కృష్ణ, నెర్రబోయిన రమేష్, దేగల వీరభద్రం, మెటికోటి సత్యనారాయణ, గురుస్వాములతో పాటు మరికొంతమంది అయ్యప్పమాలధారులు ఆదివారం ఉదయం 6 గంటలకు భద్రాచలంలోని అయ్యప్ప దేవాలయం నుండి పాదయాత్రగా బయలుదేరి నర్సాపురం వచ్చారు. ఈ సందర్భంగా చిన్నఅరుణాచల క్షేత్రంలో అరుణాచలేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి అయ్యప్ప మాలధారులకు ఆలయం వద్ద స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం దేవాలయ ప్రాం గణంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమంలో స్వాములు పాల్గొన్నారు.

# యాదాద్రి తరహాలో భద్రాద్రి

-రాములోరి సాక్షిగా భద్రాచలం అభివృద్ధి బాధ్యత నాదే

-రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

-భద్రాద్రి ప్రజల మనోభావాలకు అనుగుణంగా కార్యాచరణ

-వరద నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటాం

-ప్రాజెక్టులను ఆపే స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పండి

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-తారక రాముడికి భద్రాద్రి వాసుల నీరాజనం ..!





**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భద్రాచలం ప్రజలు ఆలోచించి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కోరారు. ఆదివారం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ స్కూల్ క్యాంపస్‌లోని హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్‌లో దిగిన కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్, ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రతిమను బహూకరించి శాలువాతో సత్కరించి సాదర స్వాగతం పలికారు. అక్కడి నుండి భద్రాచలం చేరుకున్న కేటీఆర్‌కు ఆదివాసీ ప్రజలు వారి సాంప్రదాయ కొమ్ము నృత్యాల నడుమ పార్టీ అభిమానులు గజమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ .. ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో అధికారుల విజ్ఞప్తి మేరకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకోవడం కుదరలేదని, మా అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు గెలిచాక ఆయనతో భద్రాద్రి శ్రీరాములవారిని దర్శించుకుంటానని అన్నారు. భద్రాచలం ప్రజలకు ఒక అపోహ ఉందని కేసీఆర్ కుటుంబానికి రాముడంటే ప్రేమ లేదని అనుకుంటున్నారని, రాముడిపై మా ఇంట్లో ప్రేమ లేనిదే నా పేరు తారక రామారావు అని పెడతారా అని, రాముడంటే అపారమైన భక్తి, ప్రేమ, ఆప్యాయత ఉందని అన్నారు. ఈనాడు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవాలయాన్ని ఎంత గొప్పగా తీర్చిదిద్దామో అంతే గొప్పగా భద్రాచలంలో గ్రీన్ పార్కు గాని, దేవస్థానం అభివృద్ధికి చేసుకుందామని, ఏ మాత్రం అనుమానం పెట్టుకోవద్దని అన్నారు. ఎవరో చెప్పిన మాటలు ప్రజలు వినవద్దని అన్నారు. గత రెండు సార్లు వేరే పార్టీ అభ్యర్థులను గెలిపించారని, కత్తి ఒక వ్యక్తికి ఇచ్చి యుద్ధం మరో వ్యక్తిని చేయమంటే సాధ్యమవుతుందా అన్నారు. కావున ఈ సారి రాష్ట్రంలో అధికారంలో ఉండేది బీఆర్ఎస్ పార్టీనే అని మీ అందరికి తెలుసునని, కావున మా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అయితే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

**-గులాబీ వనంలో భద్రాద్రిని చేర్చండి**

గులాబీ వనంలో భద్రాచలంను కూడా చేర్చాలని కేటీఆర్ అభ్యర్థించారు. భద్రాచలంలో ఇప్పటి వరకు గిరిజనులకు 16వేల ఎకరాల పోడు పట్టాలిచ్చామని, భద్రాచలంలో గోదావరి కరకట్ట మరమ్మత్తులకు రూ.38.5కోట్లు మంజూరు చేసి టెండర్ పూర్తి చేశామని, దానిని కూడా త్వరలోనే ప్రారంభిస్తామని, భద్రాచలం వరద నివారణ చర్యలకు శాశ్వత పరిష్కారం కనుక్కుంటామని అన్నారు. అదేవిధంగా ప్రజల కోరిక మేరకు రైతులకు కోల్డ్‌స్టోరైజ్, వెంకటాపురంలో జూనియర్ కళాశాల, చర్లలో అగ్నిమాపక కేంద్రం, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా భద్రాద్రి ప్రజలు మూడు పంచాయతీలు చేసి భద్రాద్రి ప్రజలను విడగొడుతున్నారనే అపోహలో ఉన్నారని, మూడు ముక్కలు చేసి మాకేమి మిమ్మల్ని విడగొట్టాలని లేదని, మీరు చెప్పిందే చేస్తానని, అది 1 పంచాయతీనా, 3 పంచాయతీలుగానా లేక మున్సిపాలిటీనా మీరు చెప్పిందే చేస్తానని హామీ ఇచ్చారు. గత రెండు ఎన్నికల్లో వేరే అభ్యర్థులను గెలపించారని, ప్రభుత్వానికి అనుకూలంగా లేకపోవడంతో అభివృద్ధి ఆలస్యమైందని, ఈ సారి మాపై విశ్వాసం ఉంచి డా.తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు కొంతమంది ఉన్నారని, వారికి కూడా పట్టాలివ్వమని కోరగా పట్టాలు ఇవ్వడానికి సిద్ధమైతే కేంద్ర ప్రభుత్వం ఆపుతుందని దుయ్యబట్టారు. కావున ప్రజలు బీజేపీ డిపాజిట్లను గల్లంతు చేయండి, వారికి కేంద్రంలో సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీని తిప్పితిప్పికొట్టండి అంటూ వ్యాఖ్యనించారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఒక్కఛాన్స్ ఇవ్వండి అంటున్నారు కానీ ఒక్కచాన్స్ కాదు 11 సార్లు ఇచ్చామని, 55 ఏండ్లు అవకాశం ఇచ్చినా ఏమీ చేయని వాళ్ళు, ఇప్పుడిస్తే ఏం చేస్తారని మండిపడ్డారు.

మరో కొంతమంది డబ్బు సంచులతో వస్తున్నారని, కొనేద్దాం అంగటి సరుకు అన్నట్లుగా ప్రజలను చిన్నచూపు చూసే వారికి గులాబీ జెండా ఎగురవేసి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో కడుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టుపై స్థానిక ఎమ్మెల్యే అక్రమ కేసు వేసి అనవసరంగా ప్రజలకు నష్టం వచ్చే పని చేశారని, భద్రాచలంలో డంపింగ్ యార్డ్ పనులను ప్రారంభిస్తే దానిని కూడా స్థానిక ఎమ్మెల్యే అడ్డుకున్నారని ఆరోపించారు. ఇటువంటి ఎమ్మెల్యేకు ప్రజలు సరైన బుద్ధి చెప్పి డా.తెల్లం వెంకట్రావును గెలిపించాల్సిందిగా కోరారు.






## పొంగులేటి గెలుపే లక్ష్యంగా ప్రచారం

**కాకరవాయి గ్రామంలో కాంగ్రెస్ మేనిఫెస్టోని ప్రచారం**

**తిరుమలాయపాలెం, నవంబర్ 19, ప్రభాతవార్త ః**



ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని అదే విధంగా పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విజయం కోసం తిరుమలాయపాలెం వైఎస్ ఎంపీపీ బుద్ద వంశీకృష్ణ కాకరవాయి గ్రామంలో ప్రతి గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ శ్రీనివాస్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని గతంలో కూడా ఎంతో మంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గుర్తు హస్తం మీద గెలిచి ఎన్నో పార్టీలు మారారన్నారు. అలాంటి వారికి పాలేరు ప్రజలు మళ్ళీ గుణపాఠం చెప్తారని, ప్రస్తుత అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాలేరులో భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన అన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి ఆపద్బాంధవుడుగా సహాయం అందించే శ్రీనన్న గెలుపు నల్లేరు మీద నడకే అని ఆయన అన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పటుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10సీట్లు గెలవబోతున్నామని, దానిలో పాలేరు నియోకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ఆయన అన్నారు. పాలేరులో గడిచిన 5సంవత్సరాలలో అభివృద్ధి శూన్యమని, చనిపోయిన కుటుంబాలకు రూ. 10వేలు తప్ప ఏలాంటి అభివృద్ధి చేయలేదని, చనిపోయిన వ్యక్తి రూ. 10వేలు ఇస్తే బతికున్న వారికి ఏం భరోసా కల్పిస్తారని ఆయన విమర్శించారు. ప్రజలకు దీర్ఘకాలిక సమస్యలైన సాగునీరు ప్రాజెక్టులు కట్టించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ద కనకయ్య, కట్టుకోరు శ్రీనివాస్‌రెడ్డి, మోరపాక నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విహారయాత్ర

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వారు తలసిన చిన్నారులను వారి ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కోసం వారిని హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీ చూపించడానికి ఆదివారం తీసుకెళ్లడం జరిగింది. దీనికి గాను సంస్థ రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం వారిని సంప్రదించగా వారు తలసమియా చిన్నారుల దీనస్తితి చూసి ఆ చిన్నారులకు వారు వసూలు చేసే ఎంట్రీ ఫీజు లంచ్ నగదులో చార్జీలో 50 శాతం రాయితీని ఇచ్చి వారి గొప్ప మనస్సుని చాటుకున్నారు. తలసేమియా చిన్నారులు, సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ వారు రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది తల సేమియా చిన్నారులు, వారి తల్లిదండ్రులతో రామోజీ ఫిలిం సిటీని ఊసి ఆనందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి



రవిచందర్, ఉపాధ్యక్షురాలు పావని, డాక్టర్ డి.నారాయణ మూర్తి, డాక్టర్ దీప, సభ్యులు అనిత వంశీ కిరీటి, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలికిన జేవీఎస్

**కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త:**



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జరిగిన కొత్తగూడెం రోడ్‌షోలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్‌కు నియోజకవర్గ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి సాదరంగా స్వాగతం పలికారు. హెలీ ప్యాడ్ వద్ద మంత్రి కేటీఆర్‌కు ఎదురేగి పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్‌షో వరకు తోడ్కొని వచ్చారు.

## ఓటర్ స్లిప్పుల పంపిణీ



**తుర్కపల్లి, ప్రభాతవార్త :**
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో బీఎల్వో తునికి సులోచన గ్రామస్తులకు ఆదివారం ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎన్నికల అధికారుల ఆదేశానుసారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్పులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి చింటూ, మహమ్మ్ హాజీ, మల్లేష్‌గౌడ్, పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అష్టభుజ దుర్గాదేవి ప్రతిష్టా మహోత్సవం



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య గృహము నందు అష్టభుజ దుర్గాదేవి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణులు వెన్న కూచి రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, జలాధివాసం, షేయాదివాసం, పల, పుష్పాదివాసం, పంచామృత అభిషేకాలు, యంత్ర విగ్రహ ప్రతిష్ట సంబంధిత హోమాలు, పూర్ణాహుతి, బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి వినోద్ కుమార్, డాక్టర్ అంబటి శ్వేత, అంబటి విద్యాసాగర్, శ్రీలత, డాక్టర్ కరుణాసాగర్, డాక్టర్ సునీత, పురోహితులు అరవింద్ శర్మ, చైతన్య శర్మ, సాయి కుమార్ శర్మ, పెండెం రవి, పెండెం శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.చీ

## డాక్టరేట్ పొందిన రేపాక వాసి



**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని డీ.రేపాక గ్రామానికి చెందిన సూరారం సురేష్‌కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నుండి శనివారం డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన సురేష్‌కుమార్ మాట్లాడుతూ .. తనకు డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాజేష్‌కుమార్, సత్యనారాయణ, సునీల్, దీప్లా ప్రొఫెసర్‌లు తమ విలువైన సమయాన్ని తనకు కేటాయించి పరిశోధనకు ఎంతో సహకరించారని, వారి కృషి కారణంగానే తన ప్రతిభకు ఇంతటి గుర్తింపు లభించినదని, వారి ఇరువురికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఓయూ నుండి తనకు డాక్టరేట్ రావడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని తనకు లభించిన ఈ గుర్తింపును పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి వినియోగిస్తానని సురేష్‌కుమార్ ప్రకటనలో తెలిపారు.

## నేడు జరిగే కేటీఆర్ రోడ్ షోకు విజయవంతం చేయండి

**వలిగొండ, ప్రభాతవార్త :**
నేడు వలిగొండ పట్టణంలో జరిగే బీఆర్ఎస్ పాఈర్ట వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షోను ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. అనంతరం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మొగిళ్ళ శ్రీనివాస్, మండల రైతు కో.ఆర్డినేటర్ పడమటి మమత, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దెల మంజుల, బీఆర్ఎస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కామునిగూడెంలో ఇంటింటింకి తిరుగతూ కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రస్తుత మెనిఫెస్టోని ప్రజలకు చెప్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత, రైతు బంధు మండల కో.ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, రైతు బందు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి చందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్‌గౌడ్, రైతు కో.ఆర్డినేటర్ నాతి రాజుగౌడ్, వార్డు మెంబర్ లోడి లావణ్యామధుగౌడ్, తవిటి పద్మ, తవిటి లక్ష్మి, మాధవి, పార్టీ సీనియర్ నాయకులు ఎలేందర్, కృష్ణమూర్తి, శ్రీను, తిరుమలరెడ్డి, లింగయ్య, యూత్ నాయకులు నవీన్, వెంకన్న, హమద్, సాయిరామ్, రాజు, సతీష్, మహేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేది కాంగ్రెస్ పార్టీయే



**వలిగొండ, ప్రభాతవార్త :**
డిశంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని, రాష్ట్రంలో ఏర్పాటు అయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ప్రచారంలో భాగంగా మండలంలోని ఆరూర్, ఆప్పురెడ్డిపల్లి, తుర్కపల్లి గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ 6 గ్యారంటీలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్వర్తి గ్రామానికి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ చెందిన వారు మాజీ సర్పంచ్ మల్లం శ్రీను, మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశంల ఆధ్వర్యంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ ఇచ్చిన తల్లి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ గాలి వీస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చరమగీతం పలికి కాంగ్రెస్ పార్టీని స్వాగతిస్తున్నారని, రాష్ట్రంలో 50 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, తుమ్మల యుగేందర్‌రెడ్డి, పాశం సత్తిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట పట్టణం గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గ వివిధ గ్రామాల కాంగ్రెస్, బీజేపీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మోటకొండూరు మండలం ఇక్కుర్తి పెద్ద బావి గ్రామాల నుంచి 150 మంది, బొమ్మలరామారం మండల కేంద్రం నుంచి 150 మంది, మోటకొండూరు మండల కేంద్రం నుండి హమాలీ సంఘం, సిఐటియు నాయకులు అలాగే మోటకొండూరు మండల కేంద్రం నుండి 100 మంది, బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామం నుంచి 100 మంది, రాజాపేట మండలం కురారం గ్రామం నుంచి 50 మంది, రాజాపేట మండలం చల్లూరు గ్రామం నుంచి 50 మంది స్వచ్ఛందంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి డిసిసిబి చైర్మన్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మే స్థితిలో ఆలేరు ప్రజలు లేరని అన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ తప్పకుండా ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించవలసిందిగా కోరారు. భారీ మెజారిటీతో బీఆర్ఎస్ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు.




## నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు



**కారేపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :**
ఎన్నికల నియమావళి ప్రకారం నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని కారేపల్లి ఎస్సై పి రామారావు ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో వివిధ రాజకీయ పార్టీల నేతల సమావేశం నిర్వహించారు. ప్రచార సమయంలో అనుమతులు లేకుండా బాణాసంచా కాలవకూడదని సూచించారు. రాజకీయ పార్టీలు ఓటర్లకు మద్యం, డబ్బు పంపిణీ చేయడం నిషేదమని గుర్తుంచుకోవాలని, నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ఎన్నికలు 2023 నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు, సభలు అనుమతులకు ఇతర కార్యక్రలాపాల కోసం వచ్చే ధరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలకు , సమావేశాలకు సువిధలో లాగిన్ అయితే నిబంధన లోబడి వెంటనే అనుమతులు మంజూరు వస్తుందని తెలిపారు. సువిధ యాప్ ద్వారా వస్తున్న ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూర నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమ తులు జారీ చేసేలా చొరవ చూపనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ఖర్చు రూ. 40లోలు దాటకూడదని అన్ని రకాల రిజిస్ట్రర్లు తప్పకుండా వెయింటెన్ చేయాలని ఎన్నికలకు సంబంధించి మండలంలో ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను సంప్రదిం చాలని తెలి పారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నేతలు మల్లెల నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు, తురక నారాయణ, సరేంద్ర పాల్గొన్నారు.

## రక్తదానం శిబిరం విజయవంతం



**వైరా,నవంబర్19,ప్రభాతవార్త:**
మార్పు స్వచ్ఛంద సంస్థ వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మండలం దాచాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని 20 మంది యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ప్రజలు విరివిగా రక్తదానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, అనూష, ఆనంద్, మడుపల్లి వెంకట్, మడుపల్లి వేణు, వేమిరెడ్డి బాలకోటారెడినడ, మాగంటి సునీల్, శీలం చిన్నరెడ్డి, గరిడేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో హెల్త్ క్యాంప్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏసిపి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో స్థానిక శ్రీ యాదగిరి హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ స్రవంతి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శివరామ రెడ్డి, సిఐ రమేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీకమాసం వనమహోత్సవం

పాల్వంచ, నవంబర్ 19 - ప్రభాతవార్త:



పాల్వంచలోని శ్రీనివాసగిరి గుట్ట దద్దర శ్రీవారి పాదాల వద్ద ఆర్యవైశ్య వనమహోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నఇర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు, పురుషులు పాల్గొని సందడి చేశారు. చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు నిర్వహించారు. మహిళ మణులకు చకనకటి పట్టు వస్త్రాలు మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతుల కింద ఎంపిక చేసి అందించారు. ఆర్యవైశ్య ఉత్సవ కమిటీ నాయకులు చలువాది ప్రకాష్, రవి, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుకను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వనమహోత్సవంలో వనమా వెంకటేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, జలగం వెంకటరావు, ఎర్రా కామేష్‌లు హాజరై ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో తమకు ఓట్లు వేసి మద్దతు తెలపాలని కోరారు. చారుగుళ్ల శ్రీనివాసరావు, దారా మల్లికార్జున్‌రావు, కొప్పరపు రాము, చవ్వ సంతోష్, దోగిపర్తి సతీస్, గర్రె శివ, చలువాది రాజ్యలక్ష్మి, చిరునోముల బిందు, మంజుల , దీప్తి, కల్యాణి, విమల, మౌనిక, హారిక తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 19 - ప్రభాతవార్త:



1987-88 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత ఆదివారం ఒక చోట చేరి వారి మధురానుభూతులను పంచుకున్నారు. చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంకు మన తెలంగాణలో వారేకాక ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో స్థిరపడిన వారు కూడా హాజరయ్యారు. వారి కుటుంబ, ఉదోనయగ బాధ్యతల ఒత్తిడి లేకుండా ఈ ఒక్కరోజు పాఠశాల విద్యార్థుల్లా మారి సరదాగా గడిపారు. వారందరూ ఉన్నత స్థాయిలో ఉండటానికి కారణమైన వారిసెయింట్ జోసెఫ్ పాఠశాలను, వారి ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు.

## మరణించిన నిరుపేద సభ్యురాలుకు ధరణి మహిళా సంఘం సాయం



బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త : బచ్చన్న పేట మండలం లోని లింగంపల్లి గ్రామంలో ధరణి మహిళా సంఘం సభ్యురాలు ఆర్మూల్ల ఎల్లవ్వ మరణించగా సంఘం తరుపున గ్రామ పాలకవర్గ సభ్యురాలు లక్ష్మీ నర్సవ్వ, కోఆర్డినేటర్ శ్రీనివాస్ హాజరై కుటుంబ సభ్యులకు సంతాపం తెలియచేశారు. అనంతరం సంఘం తరుపున తక్షణ సాయం కింద రూ. 5వేలు అందించారు. సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి పన్నీరు సత్యం మాట్లాడుతూ ధరణీ సంఘం మహిళా సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియచేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అశ్వాపురం,నవంబర్19,ప్రభాతవార్త.



నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో శనివారం మొండికుంట మల్లెలమడుగు నెల్లిపాక రామచంద్రాపురం తుమ్మలచెరువు బీజీ కొత్తూరు చింతిర్యాల ఆనందాపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం సీఈఓ వెంకటేష్ మాట్లాడుతూ ధాన్యం ప్యాడీ క్లీనర్స్‌లో శుభ్రపరిచి పూర్తిగా ఆరిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ఎ గ్రేడు ధాన్యం క్వింటాలుకు 2203రూపాయలు కామన్ గ్రేడుకు 2183రూపాయలని తెలిపారు.

## కల్చరల్ మీట్‌లో ప్రతిభ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 19 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కళాకారులు ఇటీవల బెల్లంపల్లి ఏరియా గొలేటి టౌన్ షిప్ నందు నిర్వహించిన సింగరేణి స్థాయి కల్చరల్ మీట్‌లలో అత్యంత ప్రతిభ కనబర్చి బహుమతులు అందుకున్నట్లు ఏరియా కళాకారులు ఆదివారం తెలిపారు. ఆర్కెస్ట్రాలో ప్రథమ బహుమతి, కర్ణాటక సంగీతం సోలో విభాగంలో ప్రథమ బహుమతి, ఖవ్వాలి ద్వితీయ బహుమతి ఫ్లూట్ విభాగంలో ద్వితీయ బహుమతులు అందుకున్నారు. త్వరలో జరగబోయే కోల్ ఇండియా స్థాయి కల్చరల్ మీట్‌లో వీరు పాల్గొన్నాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఏరియా కళాకారులు ఎన్‌సీహెచ్ పవన్‌కుమార్, డేవిడ్‌రాజు, ఏసోబు, నర్సయ్య, శ్రీనివాస్, మరినాథ్, ప్రవీన్, మనోహర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న హోమ్ ఓటింగ్ ప్రక్రియ

### - పినపాక ఏఆర్వో రాఘువరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 19 :

ఈ నెల 22 నుంచి పినపాక నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం వారి సూచనల ప్రకారం దివ్యాంగుల(పీడబ్ల్యూడీ), 80 సంవత్సరాల వయస్సు పైన కలిగిన వారి కోసం హోమ్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు పినపాక ఏఆర్వో రాఘవరెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో దివ్యాంగుల(పీడబ్ల్యూడీ), 80 సంవత్సరాల వయస్సు పైన కలిగిన హోమ్ ఓటింగ్ కొరకు 108 మంది దరఖాస్తులు చేసుకున్నారని వారికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 22న శిక్షణ పొందిన ఎన్నికల సిబ్బంది 108 మంది ఇంటి వద్దకు వెళ్లి హోమ్ ఓటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

అశ్వాపురం,నవంబర్19,ప్రభాతవార్త.

దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 106వ జయంతిని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనయాడారు. పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత సీనియర్ నాయకులు బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి సదర్‌లాల్ ఒరుగంటి రమేష్ మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ గురువయ్య సర్వర్ కోలా శశికాంత్ కాళిదాసు వెంకటేశ్వర్లు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## ఎస్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ టీఎస్) జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం చుంచుపల్లి మండలం బాబూక్యాంప్ హైస్కూల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా ఎస్‌టీయూ టీఎస్ అధ్యక్షుడు మాధవరావు ఎన్నికల అధికారిగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా బానోత్ మంగీలాల్, ప్రధాన కార్యదర్శిగా భట్టు చందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం. జ్యోతితిరాణి, సుధాకర్, ఎం. సత్యనారాయణ, బి. గోపాల్, లక్ష్మయ్య, వస్య, హరిసింగ్, అదనపు ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు, రాజువాల్, రమేష్, మోహన్, పుల్లారావు, దీనమ్మ, నాగమణి, బోడ వెంకట్‌లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంతో మాధవరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

## ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతం

పాల్వంచ, నవంబర్ 19 - ప్రభాతవార్త:

పాల్వంచలోని ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ , సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. సుమారు 300 మందికి పైగా జంటలుగా భక్తులు



పాల్గొని వ్రతాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో పూజారి జితేంద్ర శర్మ, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరభద్రం, మచ్చా శ్రీనివాసరావు, ఎల్లావుల కోటేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల హక్కుల సాధనకు అందరూ కృషి చేయాలి

పాల్వంచ, నవంబర్ 19 - ప్రభాతవార్త:



తెలంగాన రాష్ట్ర ముస్లీం నూర్ బాషా (బీసీ) దూదేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఒడ్డుగూడెంలోని సంఘం కార్యాలయంలో జరగిన సర్వసభ్య సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాసీం మాట్లాడుతూ... దూదేకుల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అత్యంత వెనుకబడిన, చేతి వృత్తులు చేసుకొని జీవనం సాగించే దూదేకుల సభ్యుల జీవనోపాధికి అవసరమైన బీసీ రుణాలను, విద్యార్థులకు అవసరమైన ఉపకార వేతనాలను, మహిళలను ప్రోత్సహించే స్వల్ప వడ్డీ రుణాలను మంజూరు చేసి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమల్, నాగుర్ వలీ, మహబూబ్, రంజాన్‌బీ, ఖాసీం, మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## ఎన్నికల అబ్జర్వర్ తుషార్ కాంత మహంతి

## ఓట్ల లెక్కింపు కేంద్ర ఏర్పాట్లు తనిఖీ




ఖమ్మం,నవంబర్ 19, ప్రభాతవార్త ః
భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం, పాలేరు నియోకవర్గాల ఎన్నికల సాదారణ అబ్జర్వర్ తుషార్‌కాంత మహంతి ఆదివారం పేర్కొన్నారు. ఈ ఎన్నికల అబ్జర్వర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ఖమ్మం పాలేరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్ర ఏర్పాట్లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సీసీ టీవీలను పరిశీలించారు. భద్రతా సిబ్బందిని స్ట్రాంగ్ రూమ్ చుట్టూ నిఘా పెట్టాలన్నారు. లెక్కింపు కేంద్ర ఏర్పాటు పనులను పరిశీలించి అదికారులకు సూచనలు చేశారు. టేబుళ్ళ ఏర్పాటు, ఏజెంట్ల సీటింగ్ ఈవిఎంల కదలికలు, అధికారులు లెక్కింపు విధుల సిబ్బంది, అభ్యర్దులు, ఏజెంట్ల ప్రవేశం, నిష్క్రమణ ఉగరించి అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అబ్జర్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసీ ఎం రాజేశ్వరి, సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# భీమవరంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తణుకులో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం ఆదివారం అక్కడకు చేరుకుని భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి రామభక్తులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్తధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తజనం శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.



# హైదరాబాద్ జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసికి పదోన్నతి




## -పదోన్నతి పొందిన మండా వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం

## -సన్మాన సభలో పాల్గొన్న పలువురు న్యాయమూర్తులు

భద్రాచలం ప్రభాతవార్త:
భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన వరంగల్ సీనియర్ సివిల్ జడ్జి మండా వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. వరంగల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన ఆయన హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ చైర్మన్‌గా హైకోర్టు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావు భద్రాచలంలో పుట్టి పెరిగి, న్యాయవృత్తిని స్వీకరించి, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులై, అంచెలంచెలుగా ఎదుగుతూ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది న్యాయమూర్తిగా న్యాయ వ్యవస్థలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. అతి పేద కుటుంబంలో జన్మించి, క్రమశిక్షణ, అకుంఠితదీక్షతో ముందకు సాగుతూ పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించి, తన వృత్తిలో నిష్టాతులుగా ప్రావీణ్యం పొంది, న్యాయమూర్తిగా నిష్కలమైన తీర్పులు వెలువరించి, కక్షిదారులు, అధికారుల మన్ననలు పొంది ఉన్నత స్థానానికి చేరుకున్నారని తెలిపారు. మండా వెంకటేశ్వరరావు తన మాతృమూర్తిని గురించి, ఆమె స్ఫూర్తితోనే నేడు ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. ఎదిగిన కొడుకు ప్రయోజకుడిగా మారి, పలువురి మన్ననలు పొందడం పట్ల వెంకటేశ్వరరావు మాతృమూర్తి ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా సత్కారగ్రహీత మండా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తాను న్నతనం నుం ఎన్నో కష్టాలు పడుతూ, అత్యంత పేదరికం అనుభవించి, న్న కూలీగా పనులు నిర్వహిం, అతి కష్టం అనుభవిస్తూ ప్రతి పనిలో తన లక్ష్యాన్ని మాత్రం మరచి పోలేదని, ఉన్నత శిఖరాలను చేరుకోవడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి భువనగిరి దేవరపల్లి నాగేశ్వరరావు, భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం, హైకోర్టు న్యాయవాది కృష్ణమాచారి, సీనియర్ న్యాయవాదులు కృష్ణ కుమార్, పీవీ.రమణరావు, బార్ అసోసియేషన్ సభ్యులు కొలిచిన నవీన్, ముత్యాల కిషోర్, గుడపర్తి నాగరాజు, కొడాలి శ్రీనివాస్, అక్తర్, సల్మాన్ రాజ్, రాము, కృష్ణకుమారి, అరుణశ్రీ, సంధ్య, అంజలి, సాధనపల్లి సతీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రాముని తలుపులు, భద్రాచల ప్రజల మనుస్సులు తాకటం మీ వల్ల కాదు

## -మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ

భద్రాచలం ప్రభాతవార్త:



ఆదివారం భద్రాచల శాసన సభ్యులు పొదెం వీరయ్య నివాసంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొని, మాటాడారు. పదేండ్లు ప్రభత్వంలో మంత్రిగా కొనసాగిన కల్వకుంట్ల తారక రామారావు ఎట్టకేలకు భద్రాచల ప్రాంతానికి రాగలిగాడని, ప్రోగ్రాం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 గంటలకు భద్రాచలంకి రావాల్సిన ఆయన కరెక్టుగా ఆ టైంకి వస్తే ఎక్కడ రాముల వారి దర్శనం చేసుకోవాల్సి వస్తుందని, రామయ్య గుడి తలుపులు మూసే 1:00 గంట సమయానికి భద్రాచలానికి వచ్చాడని, అసలు రామయ్య దర్శనం అంటే కల్వకుంట్ల వారి కుటుంబానికి ఎందుకంత భయో అర్థం కావటం లేదని విమర్శించారు. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీల విషయాన్ని గాలికి వదిలేసి, భద్రాచలం నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ఉన్న పొదెం వీరయ్య వ్యతిరేకిస్తున్న సరే, ఉన్న ఒక్క పంచాయతీని మూడు పంచాయతీలు చేస్తూ అసెంబ్లీ సాక్షిగా జీఓను ఆమోదింపజేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని, భద్రాచలానికి వచ్చి మూడు పంచాయితీల జీవోతో మీకు ఏమి సంబంధం లేనట్టుగా, ఎమ్మెల్సీ తాతా మధు రాసిచ్చినట్టుగా మాట్లాడి, భద్రాచల ప్రజలను మోసం చేసి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. భద్రాచల డంపింగ్ యార్డ్ నిర్మాణానికి ఎమ్మెల్యే అడ్డుపడ్డారని అసత్యాలు మాట్లాడుతున్నారని, అసలు భద్రాచలంలో డంపింగ్ యార్డ్ ఎక్కడ ఉందో మంత్రి కేటీఆర్‌కి గాని, ఎమ్మెల్సీ తాతా మధుకు గాని తెలుసా అని ఎదేవా చేశారు. ఒక పక్క డంపింగ్ యార్డ్ పనులు జరుగుతూ ఉంటే, డంపింగ్ యార్డ్ పనులు ఎమ్మెల్యే అడ్డుకున్నాడని అనటం మీ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. కల్వకుంట్ల వారి మాయ మాటలు భద్రాచలం ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరటానికి ఆదివారం జరిగిన కేటీఆర్ రోడ్ షోనే నిదర్శనమని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భోగాల శ్రీనివాసరెడ్డి, ఆడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బలుసు నాగ సతీష్, నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్‌కే అజీమ్, మాగాపూర్ రాజు, చెంచు సుబ్బారావు, కొలపడి వరుణ్ పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి అనంతపురం వాస్తవ్యుడు సురేంద్రబాబు రూ.1లక్ష విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ సాయిబాబాకు సమర్పించారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయన దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకస్వాములు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి, శ్రీస్వామి వారి కళ్యాణలడ్డూ వితరణ గావించారు.

